
కథానిక




# ముందుచూపు

## జ్యోత్స్న

అయితే కనీసం వాషింగ్ మిషనైనా కొనుక్కో లేదన్న మాట. అందుకే ఎం.ఎ. చదివావు నువు కూడా ఒక ఉద్యోగం చూసుకోవే. నీ జీతంతో ఇంట్లో కలర్ టి.వి., వాషింగ్ మిషన్ ఇలా ఎన్నో వస్తువులు కొనుక్కోవచ్చు అని ఎన్నిసార్లు చెప్పినా విన్నావు కాదు' ఎవరిదో స్త్రీ గొంతు బొంగురుగా ఇంట్లోంచి వినిపిస్తోంది. ఆఫీస్ నుంచి వచ్చిన రఘురాం గుమ్మంలోనే ఆగిపోయాడు. ఆ గొంతు ఖచ్చితంగా ఉమది మాత్రం కాదు. ఎవరో గెస్టు వచ్చి ఉంటారు అనుకుని ఇంట్లో అడుగుపెట్టాడు.

ఇంట్లో సోఫాలో ఒక చిన్నసైజు బంగారు ఆభరణాల దుకాణం ఉన్నట్టు భారీకాయంతో ఓ స్త్రీ కూర్చుని ఉంది. విగ్రహానికి కంచిపట్టుచీర చుట్టినట్లుంది. బ్లాక్ కూలింగ్ గ్లాసెస్, ఒళ్ళో ఖరీదైన హేండ్‌బేగ్ వంటి నిండా బంగారు నగలు, ఆమెను ఎక్కడో చూచినట్లు అనిపించింది. ఆలోచిస్తున్న రఘురాంను చూసి 'రండి! తను ఇంటర్‌లో నా క్లాస్‌మేట్ పేరు వనజాక్షి అంటూ ఉమ వనజాక్షిని భర్తకు పరిచయం చేసింది. తన బాస్ భార్య పేరు కూడా వనజాక్షే ఆమె, ఈమె ఒకరు కాదు కదా! అని దీర్ఘాలోచనలో పడ్డాడు రఘురాం. కరెక్ట్ ఈమే. ఏదో పార్టీలో చూసిన గుర్తు నమస్కారమండి. మీరు మిసెస్ జగన్నాథం కదండీ. గతంలో ఒకసారి మీ పుట్టినరోజుకో, పెళ్లిరోజుకో పార్టీ ఇచ్చినప్పుడు ఆ పార్టీలో చూసిన గుర్తు, అందుకే అడిగాను. మీ అంతటి వారు మా ఇంటికి రావడం ఎంతో సంతోషంగా వుంది. అని బయటకు అని ఇక ఉమకి లేనిపోని లగ్జరీల మీద ఆశకల్పిస్తుందేమో, తమ సంసారంలో అపశృతిదొర్లే అవకాశం ఉందేమో అని భయపడుతూ ఇంట్లోకి నడిచాడు రఘురాం. మరిక నేను వెళతానే మా వారు కూడా వస్తారు. కారు ఆఫీస్‌కు పంపాలి అంటూవనజాక్షి కుర్చీలోంచి లేచి నడుస్తున్న బంగారు ఇనప్పెట్టెలా వెళ్లింది.

రఘురాం లోపలికెళ్ళి తన రోజు వారి దినచర్యలో ఉన్నాడే గాని. మనసు మాత్రం పరిపరివిధాల ఆలోచిస్తుంది. తన భార్య ఉమ, తన మేనేజర్ భార్య వనజాక్షి ఫ్రండ్స్ అని ఉమ తనకెప్పుడూ చెప్పలేదు. ఆ అవశ్యకత రాలేదనుకున్నాడు. ఇప్పుడు ఆమె రాక ఉమలో కొత్త కోర్కెల్ని రేపి, ఆధునిక వస్తువులపైన, అలంకార వస్తువులపైన కోర్కెలు రేపుతుందేమోనని, మనసులో రఘురాం భయపడుతున్నాడు. మళ్లీ తనే ఉమ అందరిలాంటి వ్యక్తికాదు. అంత తొందరగా మారిపోదు. పిల్లల భవిష్యత్ పాడైపోతుందని పిల్లలు పుట్టేంతవరకూ ఉద్యోగం చేసి అనంతరం పిల్లల్ని పెంచడం కోసం ఆమె ఉద్యోగం మానేసింది. ఇటువంటి వ్యక్తిపై వనజాక్షి మాటల ప్రభావం పనిచేస్తుందా అంటూ ఆలోచిస్తున్నాడు.

డాబా మీద మంచంపై పడుకున్న రఘురాం ఆకాశంలో మెరుస్తున్న చుక్కల్ని చూస్తూ ఏదో ఆలోచిస్తున్నాడు పాల గ్లాసుతో వచ్చిన ఉమ అతనికి పాల గ్లాసు అందించింది. రఘురాం గ్లాసును ఒక పక్కన పెట్టి ఇంకా అలాగే ఆలోచిస్తున్నాడు

'ఏవిటీ శ్రీవారు పరధ్యానంగా ఉన్నారు ఇవాళ మా ఆడ వాసనే తగలకూడదన్నట్టు' అంటూ కొంటెగా నవ్వుతూ అడిగింది ఉమ. ఆకాశం నుంచి చూపులు ఉమవైపు మరల్చి ఓసారి చూసాడు 'పిల్లలిద్దరూ నిద్రపోయారా?' అన్నాడు.

ఓ చిన్న నవ్వు నవ్వి నిద్రపోయారంటూ తలాడించింది ఉమ. 'ఉమా మన పెళ్లయి సుమారు పదేళ్లవుతోంది. ఇప్పటికీ ఫలానా వస్తువు నాకు కొనండి అని నువ్వు అడగలేదు. అడిగి నా అసమర్థత ను ఎత్తిచూపలేకేనా... లేక కోరికల్ని మనసులోనే ఉంచుకున్నావా? అంటూ ప్రశ్నించాడు.

లేత నీలిరంగు కాటన్ చీరలో జడలో మల్లెలతో అందానికి ప్రతిరూపంలా ఉన్న ఉమ రఘురాం ప్రశ్నకు ఉలిక్కిపడి అంది. నాకు అటువంటి ఆశలుంటే ఆ ఉద్యోగాన్నే కొనసాగిద్దును అయినా ఇప్పుడెందుకొచ్చింది మీకా డౌటు? అంటు అడిగింది' లేమ. ముందు ముందు నీలో మార్పు రావచ్చునేమో అనిపిస్తుంది అన్నాడు రఘురాం ఆకాశంవైపు చూస్తూనే.

ఉమ కళ్లలోంచి రెండు నీటి బొట్లు రఘురాం గుండెలపై పడ్డాయి. ఉలిక్కిపడి ఉమ ముఖంలోకి చూసి తల నిమిరి తన గుండెలకు హత్తుకున్నాడు. నిద్రలో ఏవేవో కలలలొస్తాయి. వాటినన్నింటినీ నిజం చెయ్యాలనుకోవడం మూర్ఖత్వం. వాటిని నిజం చెయ్యలేకపోయినా భర్తను అసమర్థుడని అనుకోవడం తెలివితక్కువ తనం. ఇన్నేళ్లలో మీరు నన్ను అర్థం చేసుకున్నది ఇంతేనా? అంటూ అతని గుండెలమీదేనెమ్మదిగా ఏడ్వ ప్రారంభించింది. ఇహపోతే ఇప్పటివరకూ నేను అడక్కుండానే మీరు నా మనసు తెలుసుకొని నాకు కావలసినవన్ని సమకూర్చారు. ఇంకా నా కెందుకు అసంతృప్తి చెప్పండి' అంది గుండెలపై తలపెట్టి. ఈసారి ఏడ్పు స్థాయి పెరిగింది. ముందు ముందు మన ప్రశాంత జీవితంలో అపశృతులు దొర్లుతాయేమోనన్న అనుమానంతో అడిగాను అంతే అంటూ ఉమను తన కౌగిలిలోకి లాక్కుంటూ సంభాషణ కట్ చేశాడు. రఘురాం మనసులోని ఆలోచనలన్నీ గూడిపింజల్లా ఎగిరిపోయాయి.

టివిలో ఇప్పుడు ఎన్ని చానళ్లు పెరిగాయో తెలుసా? అదీ కలర్ టివి అయితేనే కేచ్ చేస్తుంది. కనీసం ఒక టివి అయినా కొనుక్కోలేదా? సోఫాలో కూర్చుని స్వెట్టర్ అల్లుతున్న ఉమను వనజాక్షి అడిగింది. వసంతా అయ్యాక రానున్న చలికాలాన్ని దృష్టిలో పెట్టుకుని పిల్లలకు స్వెట్టర్స్ అల్లుతుంది ఉమ. రోజుకు ఏ మాత్రం ఖాళీ దొరికినా ఏదో ఓ పని చేస్తుండడం ఉమ అలవాటు.


వనజాక్షి ప్రశ్నకు చిన్నగా నవ్వి ఊరుకుంది ఉమ. ఎప్పుడూ కాటన్ చీరల్లోను, అయిదు వందల రూపాయిలకు మించని పాలిస్టర్ మిక్స్‌డ్ చీరల్లోను కనబడలావు, మొన్న పద్మ వాళ్లింట్లో ఫంక్షన్‌కి సాదా చీరలోనే వచ్చావు. నీకు ఒక్క పట్టుచీరైనా లేదా? అడిగింది వనజాక్షి. 'అఫకోర్స్ నువు కాటన్ చీరలోనైనా అందంగా వుంటావనుకో' ఓ కాంప్లిమెంట్ పారేసింది.

దీనికి ఉమ చిరునవ్వు తప్ప బదులివ్వలేదు. ఏవిటో నీదంతా ఒక ప్రత్యేక తరహా బాబు అంది వనజాక్షి 'ఉండు కాఫీ తెస్తాను అంటూ ఉమ సోఫాలోంచి లేచి వంటింట్లోకి వెళ్ళింది.

బయట కారు ఆగిన శబ్దం విని ఎవరొచ్చారో అనుకుంటూ వీధిలోకి వచ్చింది ఉమ. కార్లోంచి వనజాక్షి దిగుతోంది. గంటకాలం, ఓ కాఫీ వృధా అని మనసులో అనుకుంటూనే లోనికి పిలిచింది.

నాకు తెలిసి ఆఫీస్ కార్లు స్వంత పనులకు వాడకూడదనుకుంటాను నెమ్మదిగానే అంది ఉమ.

మొన్ననే నేనూ, ఆయనా మారుతీకార్ల షోరూమ్‌కి వెళ్లాం ఓ కారు తీసుకుందామని. మాకు కావాల్సిన కలర్ లేక పోవడంతో కొనకుండా వచ్చేశాం. అయినా ఆఫీస్ కారు అందాకా ఉంటుంది కదా అని బదులిచ్చింది వనజాక్షి. అవునూ పిల్లల్ని ఎక్స్‌కర్షన్‌కి పంపలేదట ఏం? అడిగింది వనజాక్షి, ఇంట్లోని సోఫాలో తన స్థూలకాయాన్ని పడేసి. అడిగింది. ఎంత క్రమశిక్షణ



ఆమె అతన్ని చూసి ఎందుకు ఆశ్చర్యపోయింది.

అయినా పిల్లల్ని కనీసం ఎక్స్‌కర్షన్‌కైనా పంపకపోతే పాపం వాళ్లు బోర్ అవరూ? మా పిల్లలకి ఒక్కొక్కరికీ వంద రూపాయల పాకెట్ మనీ కూడా ఇచ్చిపంపాను గొప్పగా చెప్పింది వనజాక్షి. ఉమ కాఫీ అందిస్తూ తీసుకో అంది.

అది కాదు క్రమశిక్షణ పేరిట పిల్లల్ని అంతలా కట్టడి చేయడం ముందు ముందు వారి భవిష్యత్‌కు మంచిది కాదు. అయినా పిల్లలేరీ కనిపించరేం వారి కోసం ప్రత్యేకమైన చాక్‌లెట్లు తెచ్చాను. మధ్య తరగతి కుటుంబాలకు ఇవి ప్రతిరోజు కొనుక్కునే ధరలో వుండవు. అంది తాను తెచ్చిన చాక్లెట్లు చాలా విలువైనవని వ్యంగ్యంగా చెబుతూ.

'ప్రతిసారీ నేనే మీ ఇంటికొస్తున్నాను. మా యింటికి ఒకసారి రాకూడదూ? అంటూ వనజాక్షి ఉమను ఆహ్వానించింది. మళ్లీ తనే అంది అవును మా యింటికిరావాలంటే చాలా దూరం. ఆటోలో రావాలి బోల్డంత ఖర్చు కదూ? ప్రశ్నించింది వనజాక్షి. అయినా ఏ ఆనందం పొందకుండా పోగేసిన సొమ్మంతా ఏం చేసుకుంటావే? ఇంతవరకు ఉమ మౌనంగా ఉండడంతో వనజాక్షి అడిగింది.

అంతవరకూ మౌనంగా వింటున్న ఉమ ఇంక ఊరుకోలేకపోయింది. 'మా పిల్లలకు బంగారు భవిష్యత్‌ను ఇద్దామని' అంది. అంత వరకూ తన మాటలు మౌనంగా విని ఒక్కసారి ఉమ అలా అనేసరికి వనజాక్షి బిత్తరపోయింది. 'ఇంతవరకూ ఇన్ని మాటలాడావే, నాకు కొన్ని సందేహాలున్నాయి తీర్చు అంది ఉమ.

ఏం సాధిద్దామని వన్నడిగావుగా, లగ్జరీలకోసం ఇంత డబ్బు తగలేస్తున్నావు నువ్వేం సాధిద్దామని? పిల్లలకు ఒక్కొక్కరికి వంద రూపాయల వంతున ఇచ్చి, గర్వంగా చెప్పావు వారికి ఇప్పట్నించే డబ్బంటే లెక్కలేనితనం అలవడితే? వారు విలాసాలకు ఆ డబ్బు ఖర్చుచేసి దురలవాట్లకు బానిసయ్యే ప్రమాదముంది. మా ఇంట్లో టివి లేకపోయినా పిల్లలతో నేమా ఆయన భోజనానికి కూర్చున్నప్పుడు బోల్డన్ని విషయాలు వాళ్లకు చెబుతారు. హాయిగా కలసిమెలసి జోక్‌లేసుకుంటూ సరదాగా గడువుతాం. ఉన్నంతలో సరదాగా ఉంటాం. టివి, ఫ్రిజ్‌తోపాటు సకల సౌకర్యాలు, కొన్ని అనవసరం కూడా, ఉన్న మీ ఇంట్లో ఒకరి నొకరు పట్టించుకుని ప్రేమగా మాట్లాడుకున్నదెప్పుడు చెప్పు. తల్లిదండ్రులతో సరదాగా ఉండాలని పిల్లలకుండదా? మహిళా మండలి సమావేశాలకు నువ్వు, లయన్స్‌క్లబ్ వంటి సంస్థల సమావేశాలకో, ఆఫీస్ పనిమీద టూర్స్ కోసో ఆయన వెళ్లిపోయిం తరువాత, ఇంట్లో బిక్కుబిక్కుమంటూ ఉండే పిల్లల పరిస్థితి ఆలోచించు? అసలు మీ అందరూ కలవడానికి మీ మధ్య ప్రేమాభిమానాలు పెరగడానికి అవకాశం ఎక్కడుంది చెప్పు? గుక్క తిప్పకోకుండా ప్రశ్నించిన ఉమ ఒక్కసారి ఆగి మళ్లీ అంది.

నా దగ్గర మార్కెట్‌లో ఉన్న న్యూమోడల్ నెక్లెస్ ఉండకపోవచ్చు. కానీ అది నా అలంకరణకు లోటుగా నేను భావించడంలేదు. వాటి బదులు ఆ డబ్బులు ముందుచూపుతో పిల్లల పేర దాచితే వారికి బంగారు భవిష్యత్ ఇవ్వగలిగినందుకు, తల్లిదండ్రులుగా మాకు ఎంతో తృప్తిగా ఉంటుంది. ఇంత డబ్బు సంపాదిస్తున్నారు. ఖర్చు చేస్తున్నారు. పిల్లల కోసం ఎప్పుడైనా ఆలోచించారా? ముందుచూపుతో వారి భవిష్యత్ కోసం ఏమైనా చేశారా? నాకు తెలుసు నువ్వు ఈ రోజు ఎంత డాంబికంగా దర్జాగా బతకాలో ఆలోచిస్తున్నావు తప్ప ముందు చూపుతో భవిష్యత్ గురించి ఆలోచించడంలేదు. మా పిల్లల్లో ఆడపిల్లకు ఏడేళ్లు, చిన్నవాడికి అయిదేళ్లు ఆడపిల్ల పేర ఒక పదివేలు, పిల్లాడి పేరున ఒక పదివేలు బాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశాం. అయిదేళ్లకు మళ్లీ రెట్టింపై ఇలా వాళ్ళిద్దరూ పెరిగి పెద్దవాళ్లయ్యే సరికి వారి అవసరాలకు ఈ డబ్బు పనికొస్తుంది. పాపపెళ్ళికి, కుర్రాడి చదువుకి ఉపయోగపడుతుంది.

'రాబోయే రోజులెలా ఉంటాయో ఊహించలేం కదా, ఆయనకూ, నాకూ రేపు వయసుపైబడినాక చూసే వాళ్లెవరు? అయినా మన జాగ్రత్తలో మనం ఉండడం మంచిది. అందుకే కొంత మా ఇద్దరి కోసం కేటాయించాం. ఎల్ఐసి, ప్రావిడెంట్ ఫండ్ ఇవ్వన్నీ సరేసరి!




ఇప్పుడు నీ దృష్టిలో నేను పిసినారినో, లేక ముందు చూపున్న పొదుపరినో ఎలా అనుకున్నా ఫర్వాలేదు. నువు చెప్పిన దాన్ని బట్టి చూస్తే ఇప్పటికీ నీ లైఫ్‌కి సెక్యూరిటీ ఏమిటి? రోజులన్నీ ఒకేలా ఉండవు మీ ఆయన కేదైనా జరగకూడదనిది జరిగితే, పిల్లల గతేమిటి? నువ్వే ఆలోచించు? నా మాటలు నీకు కఠినంగా ఉన్న తీరిగ్గా ప్రశాంతంగా ఆలోచిస్తే నిదానంగా అంతా అర్థమవుతుంది. ఇదంతా నిన్ను నొప్పించాలని చెప్పలేదు. ఒక్కసారి రాబోయే రోజుల్ని గుర్తు తెచ్చుకుని, జీవితమంటే నాలుగు నగలు ధరించి,పది పట్టుచీరలు మార్చడం మాత్రమేకాదని నీకు గుర్తుచేద్దామని చెప్పాను' ఉమ చెప్పడం ఆపింది. వనజాక్షి ఉమవైపు ఆశ్చర్యంగా చూస్తూ ఉండిపోయింది.

ఎప్పుడో వచ్చిన రఘురాం తన భార్యవాగ్ధాటికి అడ్డుతగలకూడదని ఇంట్లోకి వెళ్లకుండా బయటే నిలబడి అంతా విన్నాడు. తరువాత లోనికొచ్చిన భర్తను చూసి ఉమ ఆశ్చర్యపోయింది. ఎప్పుడొచ్చారో మాటల ధ్యాసలో పడి మీకు కాఫీ కలపడం మరచాను. ఇప్పుడే తెస్తానంటూ వంటింట్లోకి నడిచింది ఉమ. తనవైపు మెచ్చుకోలుగా చూస్తున్న భర్తకి, వనజాక్షికి కాఫీ అందించింది. కాఫీ తాగడం పూర్తిచేసి థాంక్స్! అంది వనజాక్షి. ఎప్పుడూ కాఫీ తాగిన తరువాత థాంక్స్ చెప్పని వనజాక్షి ఇవాళ ప్రత్యేకంగా ఎందుకు చెప్పిందో ఉమకి సులువుగానే అర్థమయింది. వనజాక్షి అలా వెళ్ళిందో లేదో రఘురాం ఉమని కౌగిలిలోకి తీసుకున్నాడు.